
# సిగ్గేస్తోంది

సూరెపల్లి విజయ



తెగ హుషారుగా వుంది హృషికేష్‌కి! దానిక్కారణం మధువని.... ఆమె అన్న మాటలు... తెల్లగా పాల మీగడతో రోజు స్నానం చేస్తుందే మోననిపించేంత అందంగా.... నునుపు దేరిన మధువని ఎద ఎత్తులు అతడి శరీరంలోని రక్తాన్ని సలసల మరిగేలా చేస్తున్నాయి.

ఎప్పుడు రకరకాల టేస్ట్‌లను రుచి చూసే హృషికేష్ ఓ పెద్ద కంపెనీలో పబ్లిసిటీ ఆఫీసరుగా చేస్తున్నాడు. ముందు, వెనకా ఎవరూ లేరు. నాలుగంకెల్లో జీతం ఓ ఫ్లాట్, కారు.

ఏ మాత్రం అవకాశం చిక్కినా చిలక్కొట్టుడు ప్రోగ్రామ్ కండక్ట్ చేస్తూ వుంటాడు. అతడు అమ్మాయిలను ఇష్టపడినంతగా తనని తాను కూడ ఇష్టపడడు.

అతనే వూళ్లో దిగినా ముందుగా ఆ వుళ్లో వున్న ఆ టైప్ కేసుల వేటలో పడతాడు. అలా అతను చిటకొట్టుళ్ళు కొట్టి, కొట్టి విసుగొచ్చి..... ఈసారి ఫ్యామిలీ టైప్‌ను గెటప్ చేసుకోవాలనుకున్నాడు.

డబ్బు పెట్టి సుఖాలను కొనుక్కోవడం, సుఖ రోగాలను తగిలించుకోవడానికి దగ్గర దారి అని అతనికి మధ్య ఓ గోచీ స్వామి సెలవిచ్చాడు.

దాంతో పాటు డబ్బుతో వచ్చే సుఖాల మీద మోజు తగ్గి, ఎవరినైనా లైన్‌లో వేసి, వాళ్ళని ట్రాప్‌లాగి లాగి 'ఫ్రెష్' తాలుకు టేస్ట్ చవిచూడాలని డిసైడైపోయి, ఆ హంటింగ్‌లో తలమునకలై పోయేడు. అదిగో... సరిగ్గా అప్పుడే మధువని పరిచయం అయింది. ఆ పరిచయమే గమ్మత్తుగా, మత్తుగా అనిపిస్తోంది హృషీకేష్‌కి. సరిగ్గా వారం రోజుల క్రితం.

హృషీకేష్ కారు డ్రైవ్ చేస్తునే, రోడ్డు పైన కనిపించే అమ్మాయిల అందాలను చూస్తున్నాడు.

తనకు తగిన అమ్మాయి దొరుకుతుందే మోనని రెండ్రోజులుగా వీర ప్రయత్నం చేస్తున్నాడు.

క్రిందటి రోజు హోటల్ దగ్గర ఓ అమ్మాయి పరిచయం అయింది. అయిదున్నర అడుగుల ఆ అమ్మాయి కనిపించి కత్తిలా అతని గుండెలో దిగబడిపోయింది.

"హలో... మిస్" అన్నాడు ధైర్యం చేసి

"హాయ్ మిష్టర్" అంది.

"అయామ్ శృంగార"... అంది అతని చేతిని నలిపి వదిలేసి... అప్పటికే అతని గుండెని నలిపిన ఫీలింగ్... అయితే ఆ ఫీలింగ్ హాయిగా వుంది.

"మీ పేరు గమ్మత్తుగా వుంది. ఎప్పుడూ విన్లేదు శృంగార... వాటే బ్యూటీ నేమ్" అన్నాడు.

అవునన్నట్టు తలూపింది.

"ఇద్దరం కలసి టిఫిన్ చేద్దామా?" ఆశగా అడిగాడు.

"ష్యూర్... తర్వాత హార్లిక్సా... కూల్ డ్రింక్స్ తీసుకుందాం" అంటూ ఫ్లైయింగ్ కిస్ ఇచ్చింది.

స్ప్లింట్ సెకన్....

అతని ఒంట్లో వేడి ఆవిర్లు

టిఫెన్ చేస్తుండగా కావాలని తన కాలిని శృంగార కాలికి తగిలించాడు.

ఆమె యూ సిల్లీ... అని అన్లేదు. అలా అని కాలిని వెనక్కి తీసుకోలేదు.... రెండు నిమిషాల తర్వాత తన కాలిని మరింత ముందుకు జరిపి.... అతనికి సహకరించింది.

అతనికి ధైర్యం వచ్చింది.

ఆమె పక్కన కూచోని "ఏమైనా ఇబ్బందా?" అని అడిగాడు.

"కూచుంటేనా? కూచోక పోతేనా?" అడిగింది హాస్యంగా

"యూ.... నా టీ" అన్నాడు ఆమె నడుమ్మీద గిల్లి.

ఆమె మరి కాస్త అతనికి దగ్గరగా జరిగి

"నిజమా.... ఇంతవరకూ ఏ మగాడు నన్నిలా అన్లేదు" అంది.

అతను బిత్తరపోయి "ఏ మగాడూ... అంటే మీకు మగవాళ్ళతో పరిచయం వుందా?" అని అడిగాడు.

ఆమె నవ్వింది... హోటల్‌లో కూచున్న వాళ్ళు తన వైపు చూసెంత సౌండ్‌లో...

"నాకు పరిచయం వుందే మగాళ్ళతో" అంది

"మీరు మీరేం చేస్తారు?" అడిగాడు గొంతు పెగుల్చుకొని హృషికేష్

"నేను ఏమీ చేయను.... మీలాంటి వాళ్ళు ఏం చేసినా సహకరిస్తాను" అంది శృంగార.

"అంటె మీరు..... నువ్వు"

"కా....ల్.....గ....ర్ల్....ని" ఒక్కో అక్షరం వత్తి పలికింది.

అంతే.... తిన్న ఇడ్లీ.... బయటకు వచ్చిన ఫీలింగ్. ఆమె వాలకం, అదీ, చూసి మంచి కాలేజి గర్ల్, ఫామిలీ టైపో అనుకున్నాడు.

"ఛ.... యా ర్".... అనుకున్నాడు మనసులో...

టిఫిన్ అయ్యాక 'రూమ్‌కు వెళ్దామా? నైట్ కన్నా, డే టైముకే నేను ఎక్కువ చార్జీ చేస్తాను" అంది నిర్మోహ మాటంగా.

వెంటనే టిఫిన్ బిల్లు ప్లేటులో పెట్టి నాకు అర్జంటుగా పని వుంది" అని లేచాడు.

"బాత్రుంకి వెళ్ళాలా?" ఆమె జారింది.

'సారీ... నేను అలాంటి వాడిని కాదు' గంభీరంగా అని లేచి చక్కాపోయాడు.

ఆ అనుభవం జరిగాక అతనికి నిరాశ ఆవరించింది. ఎలాగైనా మంచి ఫ్యామిలీ టైప్‌ని చూసుకోవాలి అనుకున్నాడు.

సరిగ్గా అప్పుడే...

మధువని పరిచయం అయింది అదీ బస్టాప్‌లో బస్ కోసం వెయిట్ చేస్తొన్న ఆమెని చూసి మనస్సులో ఉత్సాహం ఉరకలా వేసింది. లంగా వోణితో బొద్దుగా, ముద్దుగా వుంది. నడుం మీద మడతను ముద్దు పెట్టుకొవాలనిపించేలా వుంది.

'లిఫ్ట్ కావాలా?' అని అడిగాడు హృషికేష్

'వద్దండీ.... బస్సు వస్తుంది' చెప్పింది మధువని.

'ఇవ్వాళ ఏదో స్ట్రయిక్ అన్నారే' తోచిన అబద్ధం చెప్పాడు హృషికేష్

'అయ్యో.... అలాగా' ఆమె నన్ను (నమ్మినట్టు నటించి) ఇప్పుడెలా అంది భయం భయంగా చూస్తూ.

"నేనున్నానుగా...." అంటూ ఫ్రెంట్ డోర్ ఓపెన్ చేసాడు.

బిడియంగా కూచుంది.

కారు ఓ మూల మలుపు తిరగ్గానే 'ఇక్కడే ఆపండి ఎవరైనా చూస్తే బాగోదు... ఆ మలుపు తర్వాత వచ్చే చివరిదే మా ఇల్లు' అంది.


అతను కారు ఆపి గుడ్‌నైట్ చెప్పాడు. ఆమె భయానికి నవ్వుకున్నాడు.

తనక్కావల్సింది అలాంటి కేసే.... ప్యూర్ లీ ఫ్యామిలీ టైప్ అనుకున్నాడు.

రెండో రోజు.... వర్షం వచ్చేలా వుంది.... అని అబద్ధమాడి ఆమెని తన కారులో ఎక్కించుకున్నాడు.

ఆకాశంలో మేఘం అనే శాల్తీ కనిపించక పోయినా ఆమె నన్ను (మళ్లీ నమ్మినట్టు నటించి) కారెక్కింది.

"భయంగా వుందా? నేనున్నానుగా" అంటూ



ఆమెను దగ్గరికి లాక్కున్నాడు.

ఆమె భయపడుతూనే అతనికి ఇంకా దగ్గరగా జరిగింది.

మెల్లగా ఎడమ చేతిని ఆమె నడువంపులో తాకించాడు.

ఆమె మౌనంగా వుండిపోయింది.

ఆమె మౌనం అతనికి అడ్వాంటేజ్ అయింది.

రోజులు గడుస్తున్నాయి. ఇప్పుడు బస్టాప్‌లో బస్సు కోసం వెయిట్ చేయడం లేదు.

రోజూ షికార్లు.... షాపింగ్‌లు.... చిన్న చిన్న ముద్దులు... ముచ్చట్లు....

ఓ రోజు.... తన ఫ్లాట్‌కు తీసుకెళ్ళి ఆమెను దగ్గరకు లాక్కున్నాడు.

"నాకు సిగ్గేస్తోంది?" అని దూరం జరిగింది.

"యాహూ..." అని అరవాలనిపించింది. ఇలా సిగ్గుపడే అమ్మాయిలే సెక్స్‌లో సుఖపెడతారని గోచి స్వామి చెప్పిందే గుర్తొచ్చింది. మెల్ల మెల్లగా ఆమె అతని ట్రాప్‌లోకి వచ్చింది.

వారం రోజుల తర్వాత లెక్కేసుకున్నాడు ఓ పదివేలు వదలింది. అయినా ఓ ఫ్యామిలీ టైప్ అమ్మాయి తనకు దగ్గర కాబోతుందన్న వూహే ఎక్సయిటింగ్‌గా వుంది.


ఆ రోజు రానే వచ్చింది.

ముచ్చటపడి మరో ఇరవై వేలు తగలేసాడు. మంచి డ్రామాని స్క్రీన్‌ప్లేతో సహా తయారు చేసాడు.

తన ఫ్లాట్‌కు తీసుకు వచ్చాడు మధువనిని. ఇరవై వేలతో కొనుకొచ్చిన నెక్లెస్‌ని ఆమె మెడలో వేసి ఆమె మెడ వంపులో ముద్దు పెట్టుకున్నాడు.

'నాకు సిగ్గేస్తోంది' అంది మధువని.

## రియల్ హీరోస్



షారూఖ్‌ఖాన్, సంజయ్‌దత్ భూకంప బాధితుల సహాయనిధికి తమ వంతు సహాయంగా రూ. 25 లక్షలు విరాళంగా ఇచ్చి రియల్ హీరోస్ అని నిరూపించుకున్నారు.

ఏమనాలో తెలియక వదిలేసాడు నిరాశగా.

'అవును... కిటికీలు తెరిచి వుంటే సిగ్గేయదా?' అంది.

ఓహ్.... అదా... అనుకొని... కిటికీలు మూసి... మళ్ళీ వాటేసుకున్నాడు.

'నాకు సిగ్గేస్తోంది' అంది మధువని మళ్ళీ

'మళ్ళీ సిగ్గేస్తోందా?' 'కిటికీలు వేసాను కదా....' అన్నాడు హృషికేష్.

"అవును.... లైట్ వుంటె సిగ్గేయదా?" అంది సిగ్గుతో మెలకలు తిరిగిపోతూ...

"యాహూ...." అని అరిచాడు.

హృషికేష్ రెచ్చిపోయాడు... పాలరాతి లాంటి ఆమె శరీరమ్మీద ముద్దుల ముద్రలు వేస్తూ ఆ రాత్రంతా ఆమెను నిద్రపోనివ్వలేదు.

తెల్లారి లేచి...ఏడుపు సీన్ క్రియేట్ చేసింది. బొల్డు ధైర్యం చెప్పి ఓ పదివేలు చేతిలో పెట్టి.... తప్పక పెళ్ళి చేసుకుంటానన్నాడు.

ఆ తర్వాత ఆ ఫ్లాట్ ఖాళీ చేసి...

మరో ప్రాంతంలో ఫ్లాట్ తీసుకొని, మరో ఫ్రెష్ అమ్మాయి కోసం వెతక సాగాడు.

ఆ రోజు అతని ప్రయత్నా లేవీ సక్సస్ కాలేదు. బోర్‌గా వుంది. ఒక్కడే హోటల్ ఎవన్యూకు వచ్చాడు.

క్యాండిల్ లైట్ డిన్నెర్ తీసుకుంటుంటే.... తన వెనక టేబుల్ నుంచి మాటలు వినిపించాయి. తనకు బాగా గుర్తున్న కంఠం.

మెల్లగా తల వెనక్కి తిప్పాడు.

ఒక్క క్షణం ఊపిరి బిగపట్టాడు.

శృంగార, ఆమె పక్కనే మధువని.

మధువని పగలబడి నవ్వుతూ.... 'పిచ్చి శృంగారా... డైరక్ట్‌గా నేనో కాల గర్లని అంటే ఏ మగాడైనా ఇంట్రస్ట్ చూపిస్తాడా.

నన్ను చూడు ఫ్యామిలీ టైప్ గెటప్ వేసాను. నాకు సిగ్గేస్తాంది..... అని నాలుగు డైలాగులు చెప్పేసరికి, గురుజీ నేను ఫ్యామిలీ టైప్ అని ఫీలయి నలభై వేలు తగలేసాడు. పూర్ ఫెలో.... నా భయానికి ఫ్లాట్ ఖాళీ చేసేసాడు." నవ్వుతుంది మధువని.

హృషికేష్ మొహంలో నెత్తురు చుక్క లేదు.

'అబ్బ నాకు సిగ్గేస్తాంది" అన్న డైలాగ్‌ను రిపీట్ చేస్తూ నవ్వుతోంది మధువని.

హతోస్మి.....

❋

---

ఆంధ్ర పర్వం
9వ పేజీ తరువాయి

వేసుకుంటూ, తెలంగాణా సమస్యలను తీసికొని జనంలోకి వెళ్ళి తన చిత్తశుద్ధిని రుజువు చేసుకుంటే చంద్రశేఖరరావుకు లాభం చేకూరే అవకాశం లేక పోలేదు. ఇది ఇలా వుండగా చంద్రశేఖరరావు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలలోని సీనియర్ నేతల సహకారాన్ని తీసికొని ప్రత్యేక తెలంగాణా ఆందోళన జరపటానికి నిశ్చయించుకున్నారు. నిషిద్ధ పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్లు సైతం మొదటి నుంచీ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును కోరుతున్నారు. చంద్రశేఖరరావుతో ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ -"మీ ఆందోళనా కార్యక్రమానికి నక్సలైట్లు మద్దతు ప్రకటిస్తే తీసికుంటారా?" అని ప్రశ్నించినప్పుడు జవాబిచ్చేందుకు నిరాకరించారు. అయితే ఆయన వొక మాటన్నారు, అదేమిటంటే - 'మేము ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని కొత్తగా డిమాండ్ చేయటం లేదు. ఇది వరలో వున్న తెలంగాణా రాష్ట్రాన్నే పునరుద్ధరించమని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణా రాష్ట్రం పూర్వ రూపం హైదరాబాద్ స్టేట్. దానికి బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా వుండేవారు. ఆ రాష్ట్రాన్నే ఆంధ్రప్రదేశ్ నుంచి విడదీసి ఇమ్మంటున్నా"మని. చంద్రశేఖర రావు నేతృత్వంలో జరగబోయే ఈ ఆందోళనా కార్యక్రమానికి కరీంనగర్ వేదిక కాబోతోంది. మాజీ ప్రధాన మంత్రి హరదనహళ్ళి దొడ్డెగౌడ దేవేగౌడ, ఛత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి అజిత్ జోగి సహా మరి కొందరు జాతీయ స్థాయి నాయకులు కరీంనగర్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఇక పోతే తెలంగాణా ఉద్యమాన్ని నడపనున్న చంద్రశేఖరరావు తె.దే. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తారేగానీ, ఆ పార్టీ నుంచి సంక్రమించిన శాసన సభ్యత్వాన్నిగానీ, ఉప సభాపతి పదవిని గానీ వదులుకునే ఆలోచనలో లేరు. ఈయన వైఖరిని వేచి చూద్దామన్న ధోరణిని ప్రదర్శిస్తున్న తె.దే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా వొక అనుమానం వచ్చే వుండుంటుంది, భారతీయ జనతాపార్టీ వొక వైపు తనతో మిత్రత్వాన్ని నెరపుతూనే మరోవైపులో పాయకారీగా చంద్రశేఖరరావుకి మద్దతు పలుకుతోందేమోనని. ఇక పోతే చంద్రబాబు నాయుడు మాత్రం త్వరలో చంద్రశేఖరరావుకు షోకాజ్ నోటీస్ జారీ చేయటానికి. ఆ తర్వాత ఉపసభాపతి పదవి నుంచి అభిశంసింప చేయటానికి అవసరమైన వ్యూహారచన చేయటానికి సంకల్పించనున్నారు.

❋